# పుట్టినరోగం కుదరాలంటే....?

* శ్రీ గోటేటి రామారావు *

ఒక్కసారికి పంపండి అమ్మాయిని. ఒక్క వారం రోజులుంచుకుని మళ్ళీ తీసికొచ్చి దిగబెడతాను. తల్లిప్రాణం ఒక్కమోస్తరుగా 'యిదై' పోతూంది. తండ్రిని ఏదోమోస్తరుగా సరిపెట్టుకుంటున్నాను కాని, ఆడపిల్లను ఆప్యాయంగా కడుపులో 'కూడు' తీసిపెట్టి ఆదరించేది, నవమాసాలు మోసి కని పెంచి పెద్దదానిగా చేసింది తల్లే అన్నవిషయం మీకు తెలియందికాదు. ఇప్పటికి ఎనిమిది లంఖనాలు రెండో పిల్ల. రాత్రింబవళ్లు 'అక్కా! అక్కా' అని పలవరించేస్తోంది. ఆపసికందు పరిస్థితి ఆలోచించైనా కాస్తంత కనికారం చూపండి బావగారు!

ఉన్నవారు ఆనలుసులిద్దరూనూ. ఎన్నిదెబ్బలు తిన్నా వార్నిచూసికొని, జీవిస్తున్నాయి యీరెండు ముసలిప్రాణాలు—మా సంసారపరిస్థితులు మీకు తెలియనిసంగతికాదు. పెళ్ళయి మూడేళ్ళయింది. ఏముహూర్తాన ముడిపడిందోకాని యీరోజువరకూ అల్లుడూ కూతురూ అన్న, ముచ్చట ఎటువంటిదో ఎరుగం! మాఅమ్మాయి ఎటువంటిదో మీకింతవరకు తెలియకుండా ఉండదు. అన్నెమూ పున్నెము ఎరుగని అమాయిక. వంశమర్యాదలుగల కుటుంబం కదాఅనీ మీచేతిలోపెట్టాను—అత్తవారింట్లో అమృతంపోస్తున్నా పుట్టింటారి గంజికోసమే ఆప్యాయం పడుతూంటుంది ప్రతియింటి ఆడబడుచు. నేను యీ విధంగాఅంటున్నందుకుక్షమించండి. ఆడపిల్లనుకన్న ప్రతిమానవుడూ నావిధంగా నిర్భాగ్యుడై ఉండడని అనుకుంటాను. నావల్లజరిగిన లోటుపాట్లు సవరించుకోగల శక్తి, ఉదారత్వము మీదగ్గిర లేకపోలేదు. మీరూ ఆడపిల్లలని కన్నవారే—. అల్లుడ్ని సంతోషపెట్టాలని, కూతురు కాపరం ఆనందంగా ఉండాలని ఏతల్లిదండ్రులు కోరరుచెప్పండి? కాలమానపరిస్థితుల్నిబట్టి ఉండుకున్న సంసారఛిద్రాల్నిబట్టి జరుగవలసిన ముద్దుముచ్చట్లలో లోటుపాట్లు వస్తూంటాయి, పెద్దవారు! కష్టసుఖాలు తెలిసినవారు. మాబోటి పదిమందికి చెప్పవలసినవారు! మీరుకూడా యీవిధంగా నిర్దాక్షిణ్యంగా ఉంటే మాబోటివాళ్ళం ఏమయిపోవటమో మీరే ఆలోచించండి? వేరే మీకేమీ చెప్పదగ్గవాణ్ణికాను. ఈ ఒక్కసారి మాత్రం నాప్రార్థన విని పంపించండి. మీ సెలవుప్రకారం ఎప్పుడుతీసికొచ్చి దిగబెట్టమంటే అప్పుడు సంతోషంతో తీసికొచ్చి దిగబెడతాను—యింటిదగ్గిర పరిస్థితులు యీప్రాణిపడుతూన్న ఆవేదనా కాస్తంత ఆలోచించండి......"

రామచంద్రంగారికి సుమారు అరవై సంవత్సరాలు తక్కువవుండవు. చుట్టుచంగాయి పంచ—చేతికి అంగుళంవెడల్పు బంగారుమురుగులు—కుడి నడిమ్రవేలికి బంగారు దర్భఉంగరం, ప్రక్కవ్రేలికి పచ్చపొడి ఒంటిరాయి ఉంగరం. జడకుసరిపడేంత తెల్లటిజుట్టుముడి—తెల్లటి పంపిపోయిన బొద్దుమీసాలు, మెళ్లో సన్నని రుద్రాక్షమాల—ఎప్పుడు చూచినా ఆఊడిపోయే కర్రపడకకుర్చీలోనే కూర్చుని ఉంటాడు.

ఆయనవాలకం పరికించిచూస్తే నిజంగా భూమంచిరెడ్డా! అనిపిస్తాడు. అచ్చటి బ్రాహ్మణ్యంకల్లా కాస్తంత స్థితిపరుడే అనిచెప్పొచ్చు. పాతిక ఎకరాల మాగాణి, పదిఎకరాల కొబ్బరితోటా ఉంది. అదీగాక పదిపదిహేనువేల రూపాయల వడ్డీ వ్యాపారముంది. ఇనప్పెంటిలాంటి పెద్ద మండువాలోగిలి ఉంది—ఇద్దరు కొడుకులు, ఒక్కతే ఆడపిల్ల. కూతురికి రెండువేలు కట్నంయిచ్చి లాంఛనాలు యిచ్చి ఒక అయినింటి అబ్బాయికిచ్చి పెళ్ళిచేసాడు. ఆమెకు ఒకఅబ్బాయి—అల్లుడు విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తున్నాడు. పెద్దకొడుకు ప్రకాశాన్ని శరభయ్య పెద్దమ్మాయి సీతమ్మకిచ్చి వియ్యంపొందాడు. మూడువేలరూపాయల కట్నం, ఆడబడుచు వియ్యపురాలి లాంఛనాలు, వెండిచెంబు,

పట్టుబట్టలు వగైరా పైరాబత్నుసహా ఏయిదురోజులు పెళ్ళిఅంటూ అమాంబాపతు అతువేల రూపాయల వరకూ శరభయ్యనుండి పిండాడు. అదెబ్బతో శరభయ్యపని అడుగంటిందని చెప్పొచ్చు. మిగిలిందల్లా ముప్ఫైశెంట్లు పల్లభూమి, పదిహేనువందలు శేట్‌గారి అప్పు, అరవయిరూపాయల కోర్టు గుమాస్తాగిరి ఉద్యోగం.

అంతటితో రామచంద్రంగారి దాహంతీర లేదు. ఎప్పుడో పెళ్ళికాలమందు ప్రకాశానికి అల్లు సాన్పుమీద యిస్తానన్న సైకిలు, రిష్టువాచీ యివ్వలేదని పెళ్ళయిన సంవత్సరంవరకూ కార్యమే చేసికోలేదు—ఇంటిపోరు, వీధిపోరు ఎక్కువ అవడంచేత ఎల్లాగైతే కార్యం అయిందనిపించాడు. కార్యమయిన పదిరోజులకి కాపరానికొచ్చింది సీతమ్మ. అంతే! మళ్ళీ నాటికీ నేటికీ పుట్టింటిగడప తొక్కలేదు. ఇప్పటికప్పుడే రెండుపంవత్సరాలు దాటిపోతోంది. పోనీ, అబ్బాయి ఏమైనా తెలివితక్కువవాడు. అమాయకుడా, అంటే కాకినాడలో బి.ఎ. మొదటిఏడు తెలగపెట్టున్నాడు. ఏంలాభం! భార్యని ఏవిధంగా సుఖపెట్టాలో అన్నవిషయం అమాయదారి బి.ఎ. చదువు ఏమైనా నేర్పుతుందా? అసలు నిజంగా ప్రకాశానికి ఈవిషయంలో ప్రపంచజ్ఞానం శూన్యమనిచెప్పాలి. సెలవలకి యింటికొచ్చినప్పుడల్లా సీతమ్మ ప్రకాశాన్ని కాళ్ళట్టుకుని బ్రతిమాలాలాడేది. ఒక్కనాలుగురోజులు ముచ్చటగా యిద్దరం వెళ్ళివద్దామని—అత్తవారిపేరు చెపితేసే నాన్నసంగతి జ్ఞాపకంవచ్చి 'అయ్యబాబో! నాన్నకు తెలియకుండానే!' అనేవాడు చదువుకున్న మూర్ఖుడు ప్రకాశం—

ఆంధ్ర ప్రజానీకానికి

ఒక శుభవార్త!

★

చక్కని అందమైన, అధునాతనమైన రెడీమేడ్ దుస్తులకు

తయారుచేయువారు :

**Sundaram Dress Mfg. Co.,**
**67, South Perumal Maistry St.,**
**MADURA.**

ఏజంట్లు కావలెను.

ఈవిధంగా ఉన్నాయి. ఇద్దరి వియ్యంకుల సంసారపరిస్థితులు. కాపరాని కెళ్ళిన రెండుఏళ్ల లోనూ అనేకమార్లు రామచంద్రంగారిపేర అమ్మాయిని అల్లుడ్ని పంపించమని శరభయ్య ఉత్తరాలు వ్రాశాడు. తను స్వయంగా నాలుగైదుసార్లు వెళ్ళి వచ్చాడు. అల్లుడిదగ్గరకు కూడ ఒకటిరెండుసార్లు వెళ్ళి అనేకవిధాల బ్రతిమాలాడాడు. 'అల్లాగే వస్తానంటూ, 'నాన్నగారిపేర కూడా ఉత్తరం వ్రాయండి' అంటూండేవాడు ప్రకాశం.

ఈసారైనా వియ్యంకుడి కాళ్ళమీదపడి తన కూతుర్ని పంపమని అడగటానికి వచ్చాడు శరభయ్య. ఏంచేస్తాడు పాపం! యివ్వవలసిన అముష్టి సైకిలు, రిష్టువాచీ, యిచ్చేస్తే తనకూతురి సంసారం ఏమైనా సుఖంగా ఉంటుందేమోనని ఆశపడతాడు పిచ్చి బ్రాహ్మడు—ఏంలాభం—వచ్చే అరువయి రూపాయలతోనూ పెళ్ళికయిన అప్పేతీరుస్తాడా! కుటుంబపోషణే చూసుకుంటాడా! కొస్తా కూస్తానా! ఆ రెండువస్తువులూ కొందామాఅంటే యీ కరువు, రోజుల్లో అధమం అయిదువందలైనా పోస్తేనేగాని అమరవు. పోనీ అవున్నకొండ్రకొస్తా అమ్మదామా అంటే—అది ఒట్టి చవిటిపర్ర మహాఐస్తే మూడు వందలకంటె ఎక్కువరాదు. ఉన్నది మంచికొస్తా పెళ్ళికే పూడ్చుపెట్టుకు పోయింది—అపర్ర అమ్మిన డబ్బుతో ఏదో ఒకవస్తువు కొనిచ్చి కొస్తంత కాలు చెయ్యి కూడతీసికొని రెండోది కొని ఇస్తానయ్యా బావగారు అంటే వినే ఘటంకాదు. ఏంచెయ్యాటానికీ పాలిపోక కూతురు సంసారం గురించి లోలోపల కుమిలిపోతున్నాడు శరభయ్య—......

(సశేషం)